నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
శుక్రవారం | జనవరి 17, 2025 | www.navatelangana.com

ఇదే స్ఫూర్తితో మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవాలి

జైపూర్ : నీటి వినియోగం, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, సేఫ్టీకి సంబంధించి ఢిల్లీ వేదికగా ఇటీవల ఎస్టీపీపీకి అవార్డుల పరంపర కొనసాగగా అధికారులు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ప్లాంట్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రాజ శేఖర్‌రావు అన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది అవార్డులు పొందిన నేపథ్యంలో గురువారం ఎస్టీపీపీ అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. అధికారులు అంకిత భావంతో పని చేస్తే ఇలాంటి అవార్డులు మరిన్ని పొందవచ్చునని అన్నారు. ఎస్టీపీపీ తరపున గోవా, ఢిల్లీ వేదికల మీదుగా అవార్డులు అందుకున్న జీఎం ఈఅండ్ఎం శ్రీనివాసులు, డీజీఎం ఈఅండ్ఎం పంతులా నాయక్, సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జేఎస్ సింగ్, ఏజీఎం సివిల్ కేఎస్ఎన్ ప్రసాద్, సుముద్రాల శ్రీనివాస్, అజ్మీరా తుకారాం పాల్గొన్నారు.



డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

నవతెలంగాణ-మంచిర్యాల

డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మంచిర్యాల ట్రాఫిక్ సిఐ బి.సత్యనారాయణ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం జిల్లా కేంద్రానికి చెందిన ఆటో, ట్యాక్సీ డ్రైవర్లతో పట్టణ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. డ్రైవర్లంతా రోడ్డు భద్రత నియమాలకు అనుగుణంగా వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దని సూచించారు. డ్రైవర్‌లతో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



బీడీ కార్మికులకు నెలకు 26 రోజులు పని కల్పించాలి



నిర్మల్‌టౌన్ : సాభ్లేవాగ్రే(శివాజీ)బీడీ కార్మికులకు నెలకు 26 రోజులు పని కల్పించాలని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజన్న డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌తో జనవరి 5న కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కలెక్టర్ స్పందించి ఏసీఎల్, డీసీఎల్ జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గురువారం లేబర్ ఆఫీస్ ఆవరణలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. దీనికి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న, అధ్యక్షులు బక్కన్న, ఉపాధ్యక్షులు రామలక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్నతో పాటు బీడీ యాజమాన్యం నుండి రమేష్, జనరల్ సూపర్వైజర్ జ్ఞానేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ బీడీ కార్మికులకు ఒకే యజమాని రెండు రకాలు పనులు కల్పిస్తోందన్నారు. కొందరికి పది రోజులు, మరి కొందరికి 20 రోజులు పనులు కల్పించడం సరైన పద్ధతి కాదని తెలిపారు. కార్మికులకు సమాన పని కల్పించాలని బీడీ యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు చర్చలకు రాకుండా మేనేజర్లను పంపుతూ తప్పించుకుంటున్నాయని, ఇలాంటి విధానానికి పాల్పడితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. సూపర్‌వైజర్లను కాకుండా బీడీ యాజమాన్యం చర్చల్లో పాల్గొనాలని కోరారు. తిరిగి ఈ నెల 30న రెండోసారి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నామని, దీనికి యజమాని హాజరు కావాలని ఏసీఎల్ ఆదేశించారు. లేనిపక్షంలో శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

మాట నిలబెట్టుకున్న ప్రధాని మోడీ : ఎమ్మెల్యే రామారావు పటేల్



భైంసా : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన మాట ప్రకారం నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేశారని, తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం పెండ్‌పెల్లి గ్రామంలో పసుపు పంట పొలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పసుపు బోర్డు ఏర్పాటుతో రైతాంగానికి మద్దతు ధరతో పాటు మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయన్నారు. బోర్డు ఏర్పాటుతో రాష్ట్రంలోని పసుపు రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. బోర్డు ఏర్పాటుకు కృషి చేసిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపి అరవింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పసుపు రైతు రామును సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి, నాయకులు పండిత్‌రావ్ పటేల్, మాజీ సర్పంచులు శ్రీనివాస్, రాజేశ్వర్, సాయన్న, చందర్ పటేల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు



జైపూర్ : మండల స్థాయిలో కిష్టాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. వివిధ గ్రామాలకు చెందిన 10 జట్లు మండల స్థాయి పోటీల్లో పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ కిష్టాపూర్-ఇందారం జట్లు నువ్వానేనా అన్నట్లుగా తలపడ్డాయి. పోటాపోటిగా సాగిన ఈ పోటీల్లో కిష్టాపూర్ జట్టు ప్రథమ స్థానంలో నిలువగా ఇందారం జట్టు రెండవ స్థానంతో సరిపెట్టుకుంది. యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన కిష్టాపూర్ జట్టుకు చందుపట్ల జనార్ధన్‌రెడ్డి రూ.10వేల నగదు బహుమతి అందజేశారు. రెండవ స్థానంలో నిలిచిన ఇందారం జట్టుకు చందుపట్ల పాపిరెడ్డి రూ.5 వేల నగదు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన కిష్టాపూర్ జట్టుకు మాజీ సర్పంచ్ చందుపట్ల పద్మజ పాపిరెడ్డి రూ.5 వేలు, మల్ల సత్యనారాయణరెడ్డి రూ.3వేలు, సెగ్యం లింగయ్య రూ.2వేలు అదనపు బహుమతులు అందజేశారు. కిష్టాపూర్ జట్టుకు మల్ల సత్తిరెడ్డి టీ షర్టులు, నీ ప్యాడ్స్ అందజేశారు.

అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణం

తాంసి : భీంపూర్ మండలంలోని నిపాని గ్రామంలో శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. గురువారం అలివేలు మంగ సహిత పద్మావతి శ్రీనివాసుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివ దత్తగిరి మహారాజ్ ఆధ్వర్యంలో వేద పండితులు కళ్యాణం నిర్వహించారు. గ్రామ వీధుల్లో రాత్రి శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో శోభా యాత్రలో పాల్గొన్నారు. గ్రామస్తులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజులు జాతర కొనసాగగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు.

పథకాల కోసం పరిశీలన షురూ..!

- ఉమ్మడి జిల్లాలో ప్రారంభమైన ప్రక్రియ
- అర్హులా..కాదా అని క్షేత్రస్థాయిలో విచారణ
- సాగుకు యోగ్యం కాని భూములపై ఆరా
- 21 నుంచి గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక
- 26న నాలుగు పథకాలకు ప్రభుత్వం శ్రీకారం

ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా మరో నాలుగు పథకాలకు అంకురార్పణ చేసింది. వీటిని ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం రోజున లబ్దిదారులకు అందించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం..ఆయా పథకాలకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనుంది. ఇందులో భాగంగా గురువారం నుంచి ఆయా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభించారు. ఈ నెల 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు చేపట్టే ఈ ప్రక్రియలో ఆయా పథకాలకు గుర్తించిన లబ్దిదారులు అర్హులా..కాదా అని విచారణ చేపట్టి జాబితా రూపొందించనున్నారు. వీటిని ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు చేపట్టనున్న గ్రామసభల్లో ఆమోదం తీసుకోనున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేస్తోంది. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు సదుపాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ తదితర వాటిని అమలుచేస్తోంది. వీటికి కొనసాగింపుగా మరో నాలుగు పథకాలను ప్రారంభించాలని నిర్ణయించింది. వీటిని ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం రోజున లబ్దిదారులకు అందజేయాలని భావిస్తోంది. ఇప్పటికే ఆయా పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసిన సర్కారు లబ్దిదారులను గుర్తించే పనికి శ్రీకారం చుట్టింది. తాజాగా నాలుగు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. రైతుభరోసా కింద రైతులకు ఎకరానికి రూ.6వేల చొప్పున రెండు విడతల్లో రూ.12వేల చొప్పున అందజేయనుంది. ఇందుకు కేవలం సాగుకు యోగ్యమైన భూములను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని భావించింది. దీంతో జిల్లాల వారీగా సాగు యోగ్యత లేని, రియల్ ఎస్టేట్, పరిశ్రమలు, గోదాములుగా మారిన భూములు, రాళ్లు,రప్పలు, గుట్టలు, కొండలు కలిగి సాగుకు అనుకూలంగా లేని భూములు ఎన్ని ఎకరాల్లో ఉన్నాయో వ్యవసాయ అధికారులు పరిశీలన చేపడుతున్నారు. ఇలాంటి వాటిని ఈ పథకం నుంచి తొలగించనున్నారు. మరోపక్క ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించింది. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో 63,642మంది, నిర్మల్ జిల్లాలో 46,507, మంచిర్యాలలో 48,792, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 49,927మందిని గుర్తించారు. ఇక ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఏటా రెండు విడతల్లో రూ.12వేల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా భూమిలేని నిరుపేదలతో పాటు ఉపాధిహామీలో 20రోజులకు పైగా పనిచేసి ఉండాలని నిబంధన విధించింది. ఇలాంటి అర్హులైన వారు ఆదిలాబాద్ జిల్లాలో 77,479మంది ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే వీరికి సంబంధించి జాబితా అధికారులకు చేరింది. కానీ భూభారతి పోర్టల్‌లో మరోసారి పరిశీలించి అర్హుల తుదిజాబితాను రూపొందించనున్నారు. ఇక పేదలకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన రేషన్‌కార్డులను సైతం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కుల గణన సర్వేలో గుర్తించిన లబ్దిదారుల జాబితాను ప్రభుత్వం రూపొందించింది. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో 18,741మంది, నిర్మల్ జిల్లాలో 17491మంది, మంచిర్యాల జిల్లాలో 18,788 మందిని గుర్తించింది. వీరికి సంబంధించి లబ్దిదారులు అర్హులైన వారా..కాదా అని పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారా కాదా అని విచారణ చేపట్టి జాబితా రూపొందిస్తున్నారు.



గ్రామసభల్లోనే ఎంపిక..!

ప్రభుత్వం ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను రూపొందించినప్పటికీ..వీటికి సంబంధించి నిజమైనా వారా కాదా అని క్షేత్రస్థాయి పరిశీలన చేపడుతోంది. ప్రస్తుతం సంబంధిత శాఖల అధికారులు చేపట్టిన పరిశీలన అనంతరం కనీసం 10శాతం లబ్దిదారుల వివరాలను జిల్లా స్థాయి అధికారులు సైతం సూపర్ చెకింగ్ చేయనున్నారు. నాలుగు రోజుల పాటు చేపట్టిన పరిశీలన అనంతరం రూపొందించిన జాబితాను గ్రామ, వార్డు సభల్లో పెట్టనున్నారు.

ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించి ప్రజలందరి సమక్షంలో లబ్దిదారుల ఎంపిక చేపట్టనున్నారు. ఈ సభల్లో ఎంపికైన వారిని ఈ నెల 26న ప్రారంభించనున్న పథకాలకు లబ్ధిదారులుగా గుర్తించనున్నారు. రేషన్‌కార్డులను అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపత్రాలు అందించడం, రైతుభరోసా, వ్యవసాయ కూలీలకు సాయం అందించనున్నట్లు సంబంధిత శాఖల అధికారులు చెబుతున్నారు.

సురక్షితంగా భైంసాకు యాత్రికుల బృందం

- ఎమ్మెల్యే నివాసంలో కన్నీటి పర్యంతమైన యాత్రికులు
- భోజన ఏర్పాట్లు చేసి ఓదార్చిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నవతెలంగాణ-భైంసా

ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లో భైంసాకు చెందిన యాత్రికుల బస్సు అగ్నికి ఆహుతి కాగా, వృద్ధుడు సిలెం దురుపతి సజీవ దహనమైన విషయం తెలిసిందే. సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన యాత్రికులను భైంసాకు రప్పించడానికి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి ఏర్పాట్లు చేయించారు. దారి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా ఒక్కొక్కరికి రూ.1500 ఇప్పించారు. రెండు వాహనాల్లో 50 మంది యాత్రికులు గురువారం సాయంత్రం సురక్షితంగా భైంసాకు చేరుకున్నారు. యాత్రికులు ఎమ్మెల్యే నివాసానికి వచ్చి ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు. ఒకరిని కోల్పోయామని, తమకు పెద్ద ప్రమాదం తప్పిందని, బోరున విలపించారు. ఎమ్మెల్యే వారిని ఓదార్చారు. నేనున్నానంటూ భరోసా కల్పించారు. యాత్రికుల కుటుంబ సభ్యులు, బంధువులతో ఎమ్మెల్యే నివాసం జనసందోహంతో నిండిపోయింది. సిలె దురుపతి భార్య ఎల్లవ్వ తన భర్తను కోల్పోయి కన్నీరు పెట్టడంతో ప్రతి ఒక్కరి హృదయం ద్రవించింది. ఎమ్మెల్యే రామారావు పటేల్ అక్కున చేర్చుకొని ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని అందరిని పలకరించారు. అక్కడే భోజన ఏర్పాట్లు చేయించి యాత్రికులకు వడ్డన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు యాత్రికులు కృతజ్ఞతలు చెప్పారు. అక్కడి ప్రభుత్వం తమకు అన్ని విధాలుగా ఆదుకుందని, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అక్కడి ప్రాంత ప్రజాప్రతినిధులు, రాష్ట్రీయ స్వయం సేవక సంఘ సభ్యులు తమ వద్దకు వచ్చి భోజన ఏర్పాట్లతో పాటు ఉండేందుకు వసతి కల్పించారని యాత్రికులు తెలిపారు. దురుపతి అంత్యక్రియలు ముగియగానే తమకు వాహనాలు ఏర్పాటు చేసి ఆర్థిక సాయం పంపించారని పేర్కొన్నారు. ప్రమాదం నుంచి గట్టెక్కామని, ఒకవేళ బస్సులో అందరుంటే తమ ప్రాణాలు పోయేవని కన్నీటి పర్యంతమయ్యారు.





పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యం

- ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా



నవతెలంగాణ - కాసిపేట

పౌష్టికాహారం తీసుకోవాలని, దీని ద్వారానే ఆరోగ్యంగా ఉంటారని, గిరిజన గ్రామాల్లో 60 శాతం రక్త హీనతతో బాధ పడుతున్నారని ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఆదివాసీ గిరిజన గ్రామం పెద్దాపూర్‌లో ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పీవో మాట్లాడుతూ 30,40 ఏళ్లలోనే మోకాళ్ల నొప్పులు వస్తున్నాయన్నారు. మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆదివాసీ గిరిజనులకు కల్పించే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించి సేవలను పరిశీలించారు. స్థానిక ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు పీవోకు పలు సమస్యలను వివరించి వినతిపత్రాలు అందించగా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. పావుగూడ ఆదివాసీ గిరిజన గ్రామాన్ని సందర్శించాలని ఆదివాసీ గిరిజనులు కోరడంతో పీవో కాలి నడకన పత్తి చేన్లలో నడుచుకుంటూ వెళ్లి గ్రామాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని తప్పకుండా ఉట్నూర్ రావాలని సూచించారు. డ్రాపౌట్ పిల్లలను గుర్తించి తప్పకుండా చదువుకోవాలని సూచించారు. 146 మందికి పరీక్షలు చేశారు. కంటి పరీక్షలు 63 మందికి, రక్త పరీక్షలు 35 మందికి చేశారు. ఉదయం 11 గంటలకు ఉండాల్సిన వైద్య శిబిరం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కావడంతో వేచి చూస్తూ ఇబ్బందులు పడ్డామని పలువురు గిరిజనులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ హరీశ్‌రాజ్, అడిషనల్ డీఎంహెచ్ఓ మనోహర్, ఆర్ఎంవో భీష్మా, డిప్యూటీ డీఎంహెచ్ఓలు సుధాకర్ నాయక్, అనిత, ఎస్పీడీ పీవో ప్రసాద్, వైద్యాధికారి రవికిరణ్, వైద్యులు శివప్రతాప్, శ్రీ దివ్య, ఆదివాసీ సంఘాల నాయకులు కొమ్ముల బాపు, ఆత్రం మహేశ్ పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ రాజార్షి షా



నవతెలంగాణ-సిరికొండ

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల సర్వే తీరును పొన్న, రాయిగూడ, కొండాపూర్ గ్రామాల్లో పరిశీలించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా గ్రామాలు, వార్డులలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ నెల 21 నుంచి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి పూర్తి చేయాలన్నారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అనంతరం సిరికొండ గ్రామస్తులు గ్రామంలో శ్మశాన వాటిక కోసం స్థలం, ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ ఫణిందర్, తహసీల్దార్ తుకారాం, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ సంతోష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-తాండూర్

మాదారం సెక్టార్ పరిధిలోని 3, 6 అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి తనిఖీ చేశారు. అంగన్‌వాడీ సెంటర్‌లోని వసతులు, పౌష్టికాహారం పంపిణీ స్టాకు రిజిస్టర్‌ను పరిశీలించి సూచనలు చేశారు. ప్లే స్కూల్ పౌష్టికాహారం గృహ సందర్శన కార్యక్రమాలను టీచర్ మీనను అడిగి తెలుసుకున్నారు. చిన్నతనంలో నేర్చుకునే చిన్నచిన్న అలవాట్లే భవిష్యత్తులో పెద్ద మార్పుకు దోహదం చేస్తాయని తెలిపారు. అనంతరం కేంద్రానికి వచ్చే పిల్లలకు బాలామృతంతో పాటు కోడిగుడ్లను అందజేశారు. కార్యక్రమంలో ధనలక్ష్మి ఆయాలు పిల్లలు, గర్భిణులు పాల్గొన్నారు.

భూనిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కాసిపేట: మండలంలోని కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ భూసేకరణలో భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్‌లో రాష్ట్ర ఎసీ, ఎస్టీ కమిషనర్ బాకీ వెంకటయ్యను కలిసి కోరినట్లు లంబాడీ జేఏసీ అధ్యక్షులు సపాట్ శంకర్ తెలిపారు. సర్వే నెంబర్ 148, 147లో రైతులకు రావాల్సిన నష్ట పరిహారం విషయాన్ని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చైర్మన్ వెంటనే తహసీల్దార్‌తో ఫోన్లో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న రైతులకు రావాల్సిన నష్టపరిహారం చెల్లించాలని తెలిపారని పేర్కొన్నారు.

మొక్కల ఎదుగుదలకు జాగ్రత్తలు పాటించాలి



నవతెలంగాణ-జైపూర్

గ్రామ పంచాయతీల పరిధిలో కొనసాగుతున్న మొక్కల పెంపకం పట్ల జాగ్రత్తలు పాటించాలని మండల ప్రత్యేక అధికారి, హార్టికల్చర్ జేడీ కల్పన సూచించారు. భీమారం ఎంపీడీఓ మధుసూదన్‌తో కలిసి గురువారం మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించారు. కాజిపల్లి, దాంపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించారు. అవసరాన్ని బట్టి మొక్కలకు నీటిని అందించాలని, వేడిని తట్టుకునే విధంగా చలువ నీడలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా వరుసల మధ్య పిచ్చి మొక్కలు మొలవకుండా చూడాలని సూచించారు. అనంతరం కాజిపల్లి, నర్సింగాపూర్‌లలో కొనసాగుతున్న రేషన్ కార్డుల సర్వేతో పాటు రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక తీరును పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్‌కుమార్, వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శుక్రవారం | జనవరి 17, 2025 | www.navatelangana.com

సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

లక్ష్మణచాంద మండలంలోని చామన్‌పల్లి గ్రామానికి చెందిన అంబల్ల గంగాధర్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్నారు. మెరుగైన చికిత్స నిమిత్తం రూ.2 లక్షల సీఎం ఆర్ఎఫ్ ఎల్ఓసీని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఎల్ఓసీ మంజూరు చేయించిన మహేశ్వర్‌రెడ్డికి లబ్ధిదారు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణచాంద మాజీ సర్పంచ్ ముత్యంరెడ్డి పాల్గొన్నారు.



గండ్రత్ సుజాత దంపతులకు సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకొని ఆదిలాబాద్‌కు వచ్చిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత ఆశన్న దంపతులకు మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ స్వాగతం పలికారు. గురువారం వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో వసీం, ముర్తుజ, శివాజీ, మోతీరాం, సయ్యద్ సర్ఫారాజ్, మునీర్, దత్తు ఉన్నారు.



ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత



నవతెలంగాణ-నార్నూర్

ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతతా లభిస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండలంలోని మహగావ్ గ్రామంలో నిర్వహించిన సప్తహ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ హాజరయ్యారు. గణేష్ మహారాజ్ భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్, బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, జేఏసీ మాజీ చైర్మెన్ ఉత్తం రాథోడ్, బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జ్ఞానోబా పుష్కర్, మాజీ జెడ్పీటీసీ బీరుజులాల్, ఈఈ విఠల్, డీఎస్పీ రఘునాథ్, మాజీ సర్పంచులు మధుకర్ రాథోడ్, యశ్వంత్ రావ్ చౌహన్, దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మెన్ ధారావత్ ప్రవీణ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ షేక్ దాదే అలీ, దిగంబర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లోఖండే దేవరావ్, ఏఎంసీ డైరెక్టర్ జాదవ్ కైలాస్ ఉన్నారు.

క్రీడల్లో యువత రాణించాలి

నవతెలంగాణ-సారంగాపూర్



క్రీడల్లో యువత రాణించాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు అన్నారు. గురువారం మండలంలోని బండరేవు తండలో కొనసాగుతున్న నాను మహారాజ్ 32వ జాతారోత్సవంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు జాతరకు హాజరై నాను మహారాజ్, జగదాంబదేవి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వహించే కబడ్డీ పోటీల ప్రారంభించారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, దశరథ రాజేశ్వర్, సారంగాపూర్, నిర్మల్, మార్కెట్ కమిటీ చైర్మెన్‌లు భీమ్‌రెడ్డి, అబ్దుల్ హది, దేవరకోట ఆలయ చైర్మెన్ శ్రీనివాస్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు బొల్లోజి నర్సయ్య, ఉపాధ్యక్షులు విలాస్, ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, నాయకులు నవీన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తేజు, రాజు శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిజామాబాద్ జిల్లా కేంద్రంగా కేంద్రీయ పసుపు బోర్డు ఏర్పాటుపై బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొనియాడారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బోర్డు ఏర్పాటుతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, రైతులు ఇకపై ఈ బోర్డును సద్వినియోగం చేసుకోవాలన్నారు. బోర్డు ఏర్పాటులో రైతుల కృషితో పాటు ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, తక్కల రమణరెడ్డి, ముత్యంరెడ్డి, మండలాధ్యక్షులు గంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు వీరేష్, విలాస్, పోతన్న, వాడిసెల అర్జున్, సాహెబ్ రావ్, శ్రవణ్, రాజేశ్వర్ రెడ్డి, చంద్రకాంత్, తిరుమలచారి, దినేష్, విజయ్, కార్తీక్, సుంకరి సాయి, కొండాజీ శ్రావణ్, ఎల్లయ్య, లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.

20న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలి

నార్నూర్: ఈనెల 20న ఉట్నూర్ ఐటీడీఏలో నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు పూసం ఇస్రు అన్నారు. గురువారం మరపగూడ గ్రామ పంచాయతీలో ఆదివాసీ నాయకులతో కలిసి ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అయిందని ఇన్ని సంవత్సరాల భారతావనిలో ఆదివాసుల తమ అస్తిత్వం ఉనికి కోసం అనేక పోరాటాలు చేస్తూ, దేశ స్వతంత్ర ఉద్యమాల్లో పాల్గొని, బ్రిటిష్ వారితో ఆదివాసీ పోరాట యోధుడు బిర్సా ముండా, రాంజీ గోండు, రాణి దుర్గావతి వంటి పోరాటాలు, నిజాం నవాబులతో జల్ జంగల్ జమీన్ నినాదంతో కుమురంభీం, కుమురం సూరు నవాబులతో పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించారు. ఆదివాసీ ఉద్యమ నాయకుల స్ఫూర్తి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ ముసాయిదా సభ్యులు వెనుక బడిన ఆదివాసుల సమగ్ర అభివృద్ధి కొరకు రాజ్యాంగంలో 5, 6వ షెడ్యూల్ పొందు పరిచి ఆదివాసులకు ఒక వరంగా అందించారు. కానీ వాటి అమలు అనేది క్షేత స్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా, ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని అన్నారు. కరపత్రాలు విడుదల చేసిన వారిలో ఆదివాసీ నాయకులు జైతూ ఉన్నారు.

పకడ్బందీగా భూసర్వే

- అదనపు కలెక్టర్ కె.శ్యామలదేవి



నవతెలంగాణ-ఇచ్చోడ

పంట సాగుకు యోగ్యత లేని భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పకడ్బందీగా భూమి సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ కె.శ్యామలదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయానికి యోగ్యత కాని భూముల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అడేగామ(కె) శివారంలో రియల్ ఎస్టేట్ వెంచర్లను, జున్ని గ్రామ పంచాయతీ శివారులోని మైనింగ్ స్టోన్ క్రషర్లను పరిశీలించారు. వాటికి సంబంధించిన సర్వే నెంబర్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడుతూ వ్యవసాయానికి యోగ్యం కానీ భూములు అంటే రాళ్లు రప్పలు గుట్టలు, రోడ్లు నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు రియల్ ఎస్టేట్ వెంచర్ చేసిన భూములు, పరిశ్రమలకు తీసుకున్న భూములు, రైతుల నుంచి పురోహితం స్వీకరించిన భూములను తప్పకుండా గుర్తించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించిన అనంతరం గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణరావు, అగ్రికల్చర్ ఏఓ కైలాస్, జూనియర్ అసిస్టెంట్ మోహన్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి జయంతి

నవతెలంగాణ-సారంగాపూర్

తెలంగాణ యోధుడు, ఉత్తమ పార్లమెంటేరియన్, కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి 83వ జయంతిని గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు బొల్లోజి నర్సయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ సాకారంలో జైపాల్ రెడ్డి పోషించిన పాత్ర ప్రజలెప్పుడూ మరిచిపోలేరని అన్నారు. తెలంగాణ సాధన కోసం నిశ్శబ్ద సైనికుడిలా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం చేసి అత్యంత కీలక పాత్ర పోషించారని అన్నారు. రాజకీయాల్లో విలువలకు ప్రతీకగా జైపాల్‌రెడ్డి నిలిచారన్నారు. వారి ఆశయాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌లు సోమ భీంరెడ్డి, అబ్దుల్ హాది, దేవర కోట ఆలయ చైర్మెన్ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల నాయకులు దశరథ రాజేశ్వర్, విలాస్‌రావు, నారాయణ రెడ్డి, ముత్యంరెడ్డి, సత్యపాల్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, బజార్ చిన్నయ్య, పోతారెడ్డి, మారుతి, కార్యకర్తలు పాల్గొన్నారు.



రేషన్ కార్డుల జారీలో అపోహలొద్దు

- జిల్లా సివిల్ సప్లై అధికారి వాజిద్ అలీ



నవతెలంగాణ-బోథ్

రేషన్ కార్డుల జారీలో అపోహలు వద్దని జిల్లా సివిల్ సప్లై అధికారి వాజీద్ అలి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనర్హులైన వారు ఎవరైనా స్వచ్ఛందంగా రేషన్ కార్డులను సరెండర్ చేయవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ కార్డుల జారీలో అపోహలొద్దని అన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు మీ సేవా ద్వారా ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ సమయంలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా జిల్లా వ్యాప్తంగా అర్హులైన 18,326 కొత్త రేషన్ కార్డులు జారీ అయ్యాయని అన్నారు. 360 సాఫ్ట్ వేర్ ప్రకారం ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి మొదటి విడతగా రేషన్ కార్డుల మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, అనర్హులైన వారు ఎవరైనా ఉంటే స్వచ్ఛందంగా రేషన్ కార్డులను సివిల్ సప్లై అధికారులకు అప్పగించాలని సూచించారు. రేషన్ కార్డుకు అర్హులు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 1.5 లక్షలు పట్టణ ప్రాంతంలో రూ.2 లక్షలు మించరాదన్నారు. భూమి సీలింగ్ 3.5 ఎకరాలు, చిత్తడి నేల 7.5 ఎకరాల డ్రై లైన్ దాటకూడదన్నారు. అంత్యోదయ ఆహార భద్రతా కార్డుకు అర్హులు. పాజిటివ్ వ్యక్తులు, కుష్టు రోగులు, నిరాశ్రయులు భూమిలేని కుటుంబాలు 60 ఏండ్లు పైబడిన మహిళలు లేదా ప్రాణాంతక అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలు నేతృత్వంలోని గృహాలు అలాగే రోజువారీ జీవనోపాధి పొందుతున్న వ్యక్తులు అర్హులన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎల్.రమేష్, ఈఓ అంజయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం పట్టణంలోని యాదవ సంఘ భవనంలో వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 30 మంది యాదవ యువతీ, యువకులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కాగా వారికి యాదవ సంఘం జిల్లా నాయకులు వారిని సన్మానించి, మాట్లాడారు. కృషి పట్టుదల ఉంటే యువత ఏదైనా సాధిస్తుందన్నారు. రాబోయే నోటిఫికేషన్‌లలో యువత ప్రణాళిక బద్ధంగా చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగ అభ్యర్థులకు పోటీ పరీక్షల సన్నద్ధం కోసం గ్రంథాలయం సైతం ఏర్పాటు చేస్తామని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అసుర హన్మాండ్లు యాదవ్, గౌరవాధ్యక్షుడు నారాయణ యాదవ్, మహేందర్ యాదవ్, గొర్ల రాజు యాదవ్, మంచాల మల్లయ్య యాదవ్, బీమన్న యాదవ్, నవీన్ యాదవ్, ప్రఫుల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రవికాంత్ యాదవ్ పాల్గొన్నారు.



వయోవృద్ధుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వయోవృద్ధుల సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాల అమలుకు కృషి చేసిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. గురువారం బీఆర్ఎస్ కార్యాలయంలో వయోవృద్ధుల సమాఖ్య నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సినియర్ సిటిజెన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ మంత్రి జోగు రామన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం గత బీఆర్ఎస్ అనేక కార్యక్రమాలు చేపట్టి సంక్షేమానికి కృషి చేసిందన్నారు. ఉద్యోగంలో ఉండి అనేక సేవలు అందించి, రిటైర్డ్ అయిన తరువాత కూడా వయోవృద్ధుల కోసం పని చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్న తను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ దేవిదాస్ దేశ్‌పాండే, కార్యదర్శి రాంకులకర్ణి, పల్ల సత్యనారాయణ, కిషన్, నర్సిములు, ప్రకాష్, మోహన్, ప్రేమ్‌రాజ్, కిషోర్ ఉన్నారు.



సంస్కృతి ప్రతిబింబించేలా ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-బేల



సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎస్సై దివ్యభారతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో సంక్రాతి పండుగను పురస్కరించుకొని, చిన్నారులు, యువతులు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 42 మంది పాల్గొనగా, విజేతలకు 1, 2, 3, 4, 5వ బహుమతులను అందజేశారు. దీంతో పాటు మిగతా వారికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సావాపురే విలాస్, మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్, యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి, కీర్తన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ రావు, ప్రజా సేవ కేంద్రం ఇన్‌చార్జి గట్లేవార్ రవి, గ్రామ ప్రముఖులు గుండావార్ అనోజ్, శైలేష్, గోరె విశాల్, ఉప్పల్‌వార్ కార్తీక్, శివకుమార్, ఆకాష్, కన్య రాజు, ప్రీతం పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు ఆత్మీయ భరోసా, పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శ్యామలదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు భరోసా అమలులో భాగంగా సాగులో ఉన్న వ్యవసాయ భూములను గుర్తించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేను ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ శంకర్, మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సౌద్‌లను రైతుభరోసా, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా మండలంలోని పిప్రి గ్రామ సమీపంలోని మైనింగ్ క్వారీలను పరిశీలించి, అనుమతి లేకుండా క్వారీలు, క్రషర్‌లు నడపకూడదని నిర్వాహకులకు తెలియజేశారు.

పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-ఉట్నూర్



మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో గురువారం అబ్దుల్ రెహమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు అజ్మీరా సురేష్, సులేమాన్ యాఫై, షైక్ సద్దాంలు మాట్లాడారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ రెహమాన్ ఫౌండేషన్ ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎంకు స్పందన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో గురువారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని డిపో మేనేజర్ కే.కల్పన తెలిపారు. భీంపూర్ మండలం కరంజి రూట్‌లో గుబిడి వరకు బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు బేలకు ఎక్స్‌ప్రెస్ బస్ సౌకర్యం కల్పించాలని వినతులు వచ్చినట్లు తెలిపారు. గుడిహత్నూర్ బస్ స్టాండ్‌లో రద్దీకి అనుగుణంగా సెక్యూరిటీని నియమించాలని వినతులు వచ్చాయని, ఫిర్యాదుల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పేకాట రాయుళ్లపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని బంగారుగూడలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు పోలీసులు పేకాట స్థావరంపై దాడిచేసి, పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకొని వారి వద్ద నుంచి రూ.3,960 నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముజాహిద్ తెలిపారు. అనంతరం రాంపూర్ గ్రామ సమీపంలో ప్రమాదకర పరిస్థితిలో ఆటోలో ఎక్కువ మందిని తీసుకెళుతున్న ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, ఆటోని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

హైదరాబాద్‌లో ఈనెల 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి రాజన్న అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో వర్ధంతి సభ పోస్టర్లు ఆవిష్కరించారు. మార్క్సిస్ట్ మహోపాధ్యాయులలో ఒక్కరైనా లెనిన్ అమరుడై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శత వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆర్. రామలక్ష్మణ్, ఎం.బక్కన్న, ఎస్.గంగన్న, మహేందర్, కుంచం ఎల్లయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాల కార్మికులు ఇక్కడి నియమాలు పాటించాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భవన నిర్మాణ కార్మికులు ఇక్కడి నియమ నిబంధనలను పాటించాలని సీపీఐ నాయకుడు విలాస్ అన్నారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు రోజురోజుకు తీవ్రతరం అవుతున్నాయన్నారు. యూపీ, ఎంపీ, రాజస్థాన్ నుంచి వచ్చే కార్మికులతో ఇక్కడి వారు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతం యూనియన్‌లో సభ్యత్వం తీసుకోవాలన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికులు ఐక్యమత్యంగా పోరాటం చేయాలన్నారు. జిల్లాలో మండల మహాసభలు 21 జనవరి బైంసా, ఫిబ్రవరి 1 ఖానాపూర్, 5 నిర్మల్, తేదీల్లో జరుపడానికి తీర్మానించామని అన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 24న జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని శ్యాంపూర్, జైత్రం తండ గ్రామంలో గురువారం ప్రజలకు రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై కళజాత బృందం వారు పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గాయకుడు గోవింద్‌రావు, రాథోడ్ శంకర్, గోడం ఆశిష్, కుమ్ర నగేష్, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు వారధిగా నవతెలంగాణ

నవతెలంగాణ-నార్నూర్

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నవతెలంగాణ నిలుస్తోందని ఏఎంసీ మాజీ చైర్మెన్ తొడసం నాగోరావు అన్నారు. గురువారం తాడిహత్నూర్‌లో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నవతెలంగాణ కృషి చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముక్తా రూప దేవ్, ఆదివాసీ నాయకులు ఉన్నారు.



బాధితునికి సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-సిర్పూర్(టి)



సీఈఐర్ పోర్టల్ ద్వారా రికవరి చేసిన మొబైల్ ఫోన్‌ను బాధితునికి ఎస్ఐ కమలాకర్ అందజేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో రెడీమి ఫోన్‌ని పోగొట్టుకున్న సోనులే రవీందర్ ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి రికవరీ చేశారు. గురువారం బాదితుడికి సెల్‌ఫోన్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే సీఈఐర్ పోర్టల్ ద్వారా వెబ్‌సైట్‌లో వివరాలు పొందపరిచి గుర్తిస్తామన్నారు.

'ఉద్యోగోన్నతి మరింత బాధ్యతను పెంచుతుంది'

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఉద్యోగంలో ఉద్యోగోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందని ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో ఏఎస్సైలుగా పనిచేస్తూ ఎస్సైలుగా ఉద్యోగోన్నతి పొందిన నలుగురిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగంతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణ, బాధ్యతగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలన్నారు. ఉద్యోగోన్నతి పొందిన వారిలో వాంకిడి ఏఎస్ఐ జాడే శ్యామ్ రావు, సిర్పూర్ టౌన్ ఏఎస్ఐ యాదగిరి, రెబ్బెన ఏఎస్ఐ లక్ష్మణ్ ఉన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

- తహసీల్దార్ భూమేశ్వర్



నవతెలంగాణ-బెజ్జూర్

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ భూమేశ్వర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన వారిని ఎంపిక చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. గ్రామసభ ద్వారానే ఎంపిక పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గౌరీ శంకర్, ఏపీఓ రాజన్న, ఏఓ నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ భీమ్లా నాయక్, ఆర్ఐ సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

గౌడ్ సమస్యల పరిష్కారాన్ని కృషి

- మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్



నవతెలంగాణ-తిర్యాణీ

రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యల పరిష్కారాని కృషి చేసునట్టు గౌడ జనాక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర ఉపాధ్యక్షులు జువ్వాజి అనిల్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి తాళ్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు బొమ్మగోని శంకర్ గౌడ్‌తో కలసి గౌడ సంఘం నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు పేరుమాండ్ల లచ్చా గౌడ్, మండల ఉపాధ్యక్షులు పెరుమండ్ల వెంకటేష్, తీగల నరసయ్య, గున్నాల నారాయణ, పెరుమండ్ల బాలేష్, పెరుమండ్ల లచ్చన్న గౌడ్, రంగు రాజశేఖర్ గౌడ్, నాగపూరి రమేష్ గౌడ్, కులస్తులున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి : డీసీసీ అధ్యక్షుడు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. గురువారం జైనూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్త చాటాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను కూడా గెలిపించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ముఖీద్ అహ్మద్, మాజీ వైస్ ఎంపీపీ షేక్ రషీద్, మండల ముఖ్య నాయకులు మెస్రం అంబాజి, కోట్నక దౌలత్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు మసడె చరణ్, మర్సుకోల సుదర్శన్, మాజీ ఎంపీటీసీ రమేష్, అహ్మద్ ఖాన్, చందన్‌షావ్, దత్తు, జన్నవార్ పవన్ కుమార్, పార గ్రామ అధ్యక్షుడు కుమ్ర భుజంగరావు, పేందుర్ ప్రకాష్, మాజీ డైరెక్టర్ గంగారాం, డోంగ్రే ప్రకాష్, దండుగుల మహేష్ పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేత

నవతెలంగాణ-కాగజ్‌నగర్

జిల్లాలోని ఆయా మండలాలకు బీజేపీ నూతన అధ్యక్షులుగా నియమితులైన వారికి గురువారం ఆ పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, ధోని శ్రీశైలం నియామక పత్రాలు అందించారు. చింతలమానెపల్లి మండలానికి డోకె రామన్న, తిర్యాణి మండలానికి సార రమేష్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎల్ములె మల్లయ్య నియమితులు కాగా వారికి నియామకపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రేపు నవోదయ ప్రవేశ పరీక్ష

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 24 పరీక్షా కేంద్రాలు
- హాజరు కానున్న 5,191 మంది విద్యార్థులు





నవతెలంగాణ-కాగజ్‌నగర్

2025-26 విద్యాసంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తగరతిలో ప్రవేశానికి ఈ నెల 18 (శనివారం)న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నారు. ఇందుకు గాను ఇప్పటికే విద్యాలయ సమితి అన్ని జిల్లాలలో ఏర్పాట్లు చేపట్టింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన జవహర్ నవోదయ విద్యాలయం కాగజ్‌నగర్‌లో ఉంది. రాబోయే విద్యాసంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి గత ఆగష్టులోనే దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5,191 మంది విద్యార్థులు ఈ ప్రవేశపరీక్ష రాయనున్నారు. ఇందుకు గాను ఉమ్మడి జిల్లాలో 24 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షా కేంద్రాలలో ఉదయం 11-30 నుండి మధ్యాహ్నం 1-30 గంటల వరకు పరీక్ష కొనసాగనుంది. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా హాల్‌టిక్కెట్‌లు ఇప్పటికే పొందారు. ఇంకా తీసుకోని వారు ఇప్పటికైనా ఆన్‌లైన్‌లో జీఓబి.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ నమోదు చేసి హాల్‌టిక్కెట్ పొందే అవకాశముంది. పరీక్ష మెటీరియల్‌తో పాటు పాత ప్రశ్నాపత్రాలు కూడా వెబ్‌సైట్ నుండి పొందవచ్చు.

సన్నాహక సమావేశాల ఏర్పాటు

కాగా గురువారం అన్ని కొత్త జిల్లాలలో ప్రవేశపరీక్షకు సంబంధించి సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేశారు. ప్రవేశపరీక్ష నిర్వహించే ప్రక్రియ గురించి పరీక్షల సూపరింటెండెంట్‌లు, పరిశీలకులకు అవగాహన కల్పించారు. ఉమ్మడి జిల్లాలోని ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కాగజ్‌నగర్‌లో ఈ సమావేశాలను నిర్వహించగా, కాగజ్‌నగర్‌లో నిర్వహించిన సమావేశానికి విద్యాలయం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పార్వతి, మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, విద్యాలయం సిబ్బంది హాజరయ్యారు. ఉదయం 11-30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోను విద్యార్థులను పరీక్షా కేంద్రంలోని అనుమతించవద్దని ఈ సందర్భంగా సూచించారు.

పరీక్షా కేంద్రాలు, హాజరయ్యే విద్యార్థుల వివరాలు		
జిల్లా	విద్యార్థులు	కేంద్రాలు
ఆదిలాబాద్	1,170	05
నిర్మల్	1,479	06
మంచిర్యాల	1,383	07
కుమురం భీం-ఆసిఫాబాద్	1,159	06
మొత్తం	5,191	24

సిబ్బంది పెండింగ్ జీతాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం ఆస్పత్రి సూపరిండెంట్ ప్రవీణ్‌కు సిబ్బందితో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో పనిచేస్తున్న సానిటేషన్ పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి జీఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డీఎంఈ పరిధిలోని ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న కార్మికులకు బడ్జెట్ రాలేదనే నేపంతో కాంట్రాక్టర్లు 4 నెలలుగా జీతాలు చెల్లించకుండ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వెంటనే బడ్జెట్ విడుదల చేసి కార్మికులకు జీతాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినచోను అమలు చేయకుండా కార్మికులకు కొద్దిమంది కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై కార్మికులకు అన్యాయం చేయుచున్నారన్నారు. చట్ట ప్రకారం రావాల్సిన సెలవులను సైతం అమలు చేయడం లేదని, అడిగిన కార్మికులపై దౌర్జన్యానికి తెగబడుతున్నారన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి వాటి వివరాలు వెంటనే తెలియజేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, హాస్పిటల్ ప్రెసిడెంట్ శ్రీశైలం, సిబ్బంది గుణవంతురావు, మారుతి, నీలకమల, కార్మికులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- పోతురాజు ధర్మరాజు ఉత్సవాల్లో ఎమ్మెల్యే కోవలక్ష్మి



నవతెలంగాణ-కెరమెరి

ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. గురువారం మండలం ఇందాపూర్ గ్రామంలో కొనసాగుతున్న పోతురాజు ధర్మరాజు ఉత్సవాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని, భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. పోతురాజు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అంతకు ముందు పోతురాజు ధర్మరాజు ఆలయంలో సాంప్రదాయ పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందూర్ మోతిరాం, జడ్పీటీసీ సెడ్మాకి ధృపతబాయి, ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు సిడాం ధర్ము, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇఫ్తేకార్ అహ్మద్, గోగర్ల రాజయ్య పాల్గొన్నారు.

పాదుకల దర్శనానికి సర్వం సిద్ధం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రానికి చేరిన జగద్గురు నరేంద్ర ఆచార్య రత్నగిరి మహారాజ్ పాదుకలను దర్శించుకోవడానికి నిర్వాహణ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని తాటిపెల్లి దిలీప్ నివాసంలో పాదుకులకు పూజలు నిర్వహించి భక్తులు దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటల తర్వాత మహారాజ్ పాదుకలు దర్శించుకోవచ్చని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేడు ప్రేమల గార్డెన్ పక్కన బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు సతీష్ బాబు, సంస్థ జిల్లా అధ్యక్షుడు చందనకడ్ బాలాజీ, జిల్లా నిరక్ష్ దిలీప్ గైక్వాడ్, ధర్మక్షేత్ర ప్రముఖులు పండరి చాప్లేలు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రాల్లోని మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న వివిధ రకాల పోస్టులకు సంబంధించి అవుట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయడానికి నేటితో ముగియనున్న గడువును ఈనెల 22 వరకు పెంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని వర్గాలకు దరఖాస్తు రుసుం నుండి మినహాయింపు చేయడం జరిగిందని, ఇప్పటివరకు డీడీలు ఇచ్చినవారు తిరిగి తీసుకోవాలని, ఇంకా మిగిలిపోయిన అర్హత గల నిరుద్యోగులు విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్షేత్రస్థాయి సర్వే పరిశీలించిన కలెక్టర్



ఆసిఫాబాద్ : సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



సిర్పూర్(టి) : సర్వే గురించి అధికారులను అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్


ఈనెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికలో భాగంగా నాలుగు రోజుల పాటు కొనసాగనున్న క్షేత్రస్థాయి సర్వేను జిల్లా కేంద్రంతో పాటు మండలంలోని అంకుసాపూర్ వివిధ గ్రామాల్లో సర్వే తీరును కలెక్టర్ వెంకటేష్ ధోత్రే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం లేని భూముల వివరాలు నమోదు చేయకూడదన్నారు. వివిధ పనులపై ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ కింద తీసుకున్న భూములకు రైతు భరోసా ఇవ్వకూడదన్నారు. రాళ్లు, గుట్టలు గల భూములను పరిశీలించాలని సూచించారు. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికెళ్లి కుటుంబ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో అన్హారులకు ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని వ్యవసాయ కూలీలు, నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు పనిచేసిన కుటుంబాలను గుర్తించి జాబితాను రూపొందించి గ్రామ సభలలో ప్రవేశపెట్టాలన్నారు. నిర్ణిత గడువులోగా సర్వేను పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సందీప్ నగర్‌లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రోహిత్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపెల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను గురువారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా పరిశీలించారు. సర్వే పారదర్శకంగా కొనసాగాలని, ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా చూడాలని ఈ సందర్భంగా సర్వే సిబ్బందికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, ఎంపీడీఓ రమేష్ పాల్గొన్నారు.

వాంకిడి : ప్రభుత్వం ఈనెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో లబ్దిదారుల ఎంపిక సర్వే పారదర్శంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండల కేంద్రంలో వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములు, రేషన్ కార్డు సర్వేను రైతు భరోసాలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ రాథోడ్ భూక్యతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారిని గుర్తించి జాబితాను గ్రామసభలో పెట్టాలని, వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను గుర్తించి జాబితాను తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీఓ జావిద్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ ఏడీ సోమేష్, పంచాయతీ కార్యదర్శి శివ, సర్వేయర్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండలంలో ఏటి గూడెం గ్రామంలో గురువారం రైతు భరోసా, రేషన్ కార్డ్ ఫీల్డ్ వెరిఫికేషన్ సర్వే ప్రారంభమైంది. సర్వేలో తహసీల్దార్ భుమేశ్వర్, ఎంపీడీఓ గౌరీ శంకర్, ఏఓ నాగరాజు, ఏఈఓ మీనా, గ్రామ కార్యదర్శి తుకారాం పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాల అమలు కోసం నిర్వహిస్తున్న సర్వేను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించి ఎలాంటి తప్పులు జరగకుండ, త్వరితగతిన పూర్తి చేసి రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా సంబంధిత వివరాలను సక్రమంగా సేకరించాలని సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సత్యనారాయణ, గిరీష్, అధికారులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్ : సర్వేను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా



వాంకిడి : సర్వే వివరాలను తెలుసుకుంటున్న అధికారులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మంచిర్యాల
శుక్రవారం | జనవరి 17, 2025 | www.navatelangana.com

అర్హులకు రేషన్ కార్డులు అందేలా చూస్తాం

నవతెలంగాణ-నస్పూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల కార్యక్రమంలో భాగంగా నస్పూర్ మున్సిపాలిటీలో అర్హులైన వారికి రేషన్ కార్డు అందేలా చూస్తామని మున్సిపల్ కమిషనర్ సతీష్ అన్నారు. గురువారం 1305 రేషన్ కార్డుల దరఖాస్తులపై మున్సిపల్ వార్డు ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వారి జాబితా తయారు చేసేల సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో సర్వే అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పశుగణన

నవతెలంగాణ-లక్షెట్టిపేట



మండలంలో పశుగణన కొనసాగుతోంది. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 13, 6వ వార్డులలో పశుగణన చేపట్టగా పశుగణన సూపర్‌వైజర్ డా.మంచాల భూమయ్య పరిశీలించి సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లలో ఉన్న పశువులు, పెంపుడు జంతువులు, కోళ్ల వివరాలను పగడ్బందీగా లెక్కించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్ గంగమల్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసం రైతు భరోసా అమలు

• కలెక్టర్ కుమార్ దీపక్



లక్షెట్టిపేట : సర్వే వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-లక్షెట్టిపేట

జిల్లాలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు చేపడుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఎల్లారం, గుల్లకోట గ్రామపంచాయతీలు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో కొనసాగుతున్న రేషన్ కార్డు, రైతు భరోసా సర్వే ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలన్నారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డులకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని ఆదేశించారు. వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీఓ సరోజ, మండల వ్యవసాయ అధికారి ఆర్.శ్రీకాంత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జైపూర్ : ప్రభుత్వ పథకాల పంపిణీకి సంబంధించి గ్రామ పంచాయతీల వారిగా చేపట్టిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా కొనసాగాలని ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణ సూచించారు. గురువారం మండల కేంద్రంలో కొనసాగుతున్న రేషన్ కార్డుల సర్వే తీరును పరిశీలించిన ఆయన లబ్ధిదారుల వివరాల నమోదును తనఖీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో డీఎంఎఫ్‌టీ నిధులతో కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణపు పనులు తనిఖీ చేశారు. అదే విధంగా మండలంలోని టేకుమట్ల, ఎల్కంటి, ఇందారం, రామారావుపేట్, టేకుమట్ల గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను ఎంపీఓ శ్రీపతి బాపురావు పరిశీలించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు సుమన్, రజిత, శ్రావణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాండూర్ : రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికలో మెలకువలు పాటించాలని మండల స్పెషల్ ఆఫీసర్ అంజయ్య తెలిపారు. గురువారం మండలంలోని కొత్తపెల్లి గ్రామపంచాయతీలో గల వ్యవసాయతర పట్టా భూముల గుర్తింపు సర్వే చేపట్టారు. తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, వ్యవసాయ అధికారి సుష్మతో సాగులో లేని వ్యవసాయ పట్టా భూములను గుర్తించారు. గుర్తించిన భూములు ఎందుకు ఎప్పటినుండి వ్యవసాయేతర భూములుగా మార్పు చెందాయన్న విషయాన్ని రైతుల వివరణ కోరాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్ఐ ఏజాజుద్దీన్, పంచాయతి సెక్రటరీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి రెవెన్యూ గ్రామాన్ని తహసీల్దార్ జ్యోత్స్న గురువారం సందర్శించి సాగులో లేని భూములను గుర్తించారు. గ్రామ సామాజిక పటం, రెవెన్యూ నక్ష ఆధారంగా సాగులో లేని భూములను గుర్తించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి రైతు భరోసా పథకం అమలు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విధివిధానాల గురించి వివరించారు. వ్యవసాయేతర భూముల గుర్తింపుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఆమె వెంట రైతులు, అధికారులున్నారు.

జన్నారం : మండలంలోని కొత్తపేటలో సాగుకు యోగ్యంకానీ భూములపై మండల అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తపేట గ్రామ శివారులో స్థానిక తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓ అక్రం, పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో సాగుకు యోగ్యం కానీ భూముల సర్వే నిర్వహించారు. రైతు భరోసా విషయమై ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.



జైపూర్‌లో..



తాండూర్‌లో..



జన్నారంలో..

ఈజీఎస్ సిబ్బందికే అధికారుల వంత

• ప్రశ్నించిన పట్టించుకోని అధికారులు
• నామమాత్రంగా ప్రజావేదిక



నవతెలంగాణ-కాసిపేట

ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన ప్రజావేదికలో సామాజిక తనిఖీ బృందం అధికారులు ఈజీఎస్ సిబ్బందికే వంత పడినట్టు కనిపించింది. పనుల్లో తప్పులు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేసిన అధికారులు వాటిని పెద్దగా పట్టించుకోకుండా ప్రశ్నిస్తూ సమస్యలను వివరించే సామాజిక తనిఖీ బృందం సభ్యులను బహిరంగంగానే నిలవరిస్తూ తూతూ మంత్రంగా ప్రజా వేదిక ముగించి స్వల్ప జరిమానాలు, రికవరీలకు ఆదేశాలు ఇవ్వడం విమర్శలకు తావిస్తుంది. ఇదంతా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎస్ కిషన్ ఎదుట జరుగుతున్న ఆయన కూడా ఈజీఎస్ సిబ్బంది వైపు మాట్లాడినట్టు కనిపించింది. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీలో చేపట్టిన రూ.4.85 కోట్ల పనులకు సంబంధించి నివేదిక సమర్పించారు. ఈ తనిఖీలో సామాజిక తనిఖీ బృందం జరిగిన తప్పులు, లోపాలను వివరించారు. దీని ఆధారంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎస్. కిషన్ జరిమానాలు, రికవరీలకు ఆదేశించారు. ఇందులో లంబాడీతండా(కె) పంచాయతీలో రూ.1000, పెద్దనపల్లి పంచాయతీలకు రూ.1000 జరిమానా విధించారు. సోమగూడెం(కె) పంచాయతీలో రూ.7805, పెద్దనపల్లిలో రూ.4262, కోనూర్‌లో రూ.621, రొట్టెపల్లిలో రూ.541, లంబాడీతండా (డీ)లో రూ.1878, కోమటిచేనులో రూ.517, మల్కేపల్లిలో రూ.1047లను రికవరీ ఆదేశించారు. మొత్తం రూ.2000 జరిమానాలు. రూ.16166 రికవరీలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సాంబశివ రావు, ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, ఎంపీవో శేఖ్ సఫ్దర్ అలీ, సామాజిక తనిఖీ బందం ఎస్పీఎం వేణు, ఎస్ఆర్పీ రంజి, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, డీఆర్పీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ పరిహారం అందిస్తాం

• కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-మంచిర్యాల

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం- విజయవాడ జాతీయ రహదారి 163జీ నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన వారి వివరాలను ఆర్డీఓ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించి కార్యాలయానికి వచ్చిన బాధితులతో మాట్లాడారు. జాతీయ రహదారి 163జీ 384 కిలో మీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదిస్తే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్టు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.

రేపు జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష



నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో ఈనెల 18న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య తెలిపారు. గురువారం డీఈఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 18న ఉ11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ట్రినిటీ ఉన్నత పాఠశాల, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కార్మెల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాల, చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మందమర్రి పట్టణంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

పరస్పరంగా బీజేపీ కాంగ్రెస్ ఫిర్యాదులు

నవతెలంగాణ-మంచిర్యాల

కొన్ని రోజులుగా మంచిర్యాలలో రౌడీ ఇజం నడుస్తుందని బీజేపీ నాయకులు, ఎక్కడ గొడవలు జరిగిన మంచిర్యాల ఎమ్మెల్యేకు అంటగడుతున్నారంటూ జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాయకులు పరస్పరం మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్‌కు ఫిర్యాదు చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీసీపీని కలిసిన బీజేపీ నాయకులు మాట్లాడుతూ గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలుగా పనిచేసిన ఇలాంటి దాడుల సంస్కృతి మంచిర్యాల నియోజకవర్గంలో చోటు చేసుకోలేదని, ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి కొందరు యువకులను దురలవాట్లకు బానిసలను చేసి ప్రతి పక్ష నాయకులపై దాడులు చేసేలా ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. మంచిర్యాలలో ఎన్నడూ లేని విష సంస్కృతిని తీసుకవచ్చారని, ప్రశాంతంగా ఉన్న జిల్లాలో అలజడులను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. బుధవారం పట్టణంలో బీజేపీ నాయకుడు మెట్టుపల్లి జయరామ్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందించారు.

దాడికి ఎమ్మెల్యేకు సంబంధం లేదు...

బీజేపీ నాయకుడు జయరామ్‌పై జరిగిన దాడికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ఎలాంటి సంబంధం లేదని, మంచిర్యాలలో ఎక్కడ గొడవ జరిగినా ఎమ్మెల్యేకు అంటకట్టడం ప్రతి పక్షాలకు ఆనవాయితీగా మారిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావు, గాజుల ముఖేష్ గౌడ్, మిట్టపల్లి లక్ష్మిపై డీసీపీ భాస్కర్‌కు ఫిర్యాదు చేశారు. మిట్టపల్లి జయరామ్‌పై దాడి ఘటనను ఎమ్మెల్యేపై రుద్దేందుకు వారు ప్రయత్నం చేస్తున్నారని వ్యక్తిగత గొడవలు, భూతగాదాలను ఎమ్మెల్యే కనుసన్నల్లో జరుగుతున్నాయని ఆరోపించడం సరికాదన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రజల్లో చెడ్డ పేరు తెచ్చేలా బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు సంయుక్తంగా కుట్ర పన్నారని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని చూసిన రఘునాథ్ రావుకు టికెట్ రాకపోవడంతో మతిభ్రమించి ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులూ ఫిర్యాదులో పేర్కొన్నారు.





సమ్మె విచ్ఛిన్నానికి ప్రయత్నిస్తే సహించేది లేదు

• హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్



నవతెలంగాణ-జైపూర్

హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు చేపట్టనున్న సమ్మె విచ్ఛిన్నానికి ప్రయత్నిస్తే సహించబోమని రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ హెచ్చరించారు. కాంట్రాక్టు కార్మికులతో కలిసి గురువారం ఎస్టీపీపీ ప్రధాన ద్వారం ఎదుట ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్టీపీపీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18న చేపట్టనున్న టోకెన్ సమ్మెను సింగరేణి యాజమాన్యం విచ్ఛిన్నం చేసే ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నించిన యాజమాన్యం కనీసం స్పందించకపోవడం బాధాకరమని, సమ్మెకు సిద్ధమైన కార్మికులను కలుస్తున్న అధికారులు సమ్మెకు వెల్లవద్దని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కారణంగా నేడు సమ్మెకు వేళ్లాల్సివస్తోందన్నారు. ఎన్టీపీసీ మాదిరిగా కార్మికులకు రూ.5 వేల అలవెన్స్ ఇవ్వాల్సిన బాధ్యత మర్చిన సింగరేణి అధికారులు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు మానుకోవాలన్నారు. నిర్దేషిత ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంలో అహర్నిషలు కృషి చేస్తున్న కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యమంలో హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు తిప్పారపు సారయ్య, ఎస్టీపీపీ నాయకులు లక్ష్మణ్, విక్రమ్, సాయికృష్ణా రెడ్డి, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, చారి, రాజు, కార్మికులు పాల్గొన్నారు.

సర్వే సిబ్బందికి తహసీల్దార్ సూచనలు

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని పలు గ్రామాల్లో ఫీల్డ్ సర్వే నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీఓ జలంధర్ సూచనలు చేశారు. గురువారం జన్నారం గ్రామంలో పర్యటించారు. అక్కడ సర్వే చేస్తున్న అధికారులు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు కోసం లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్ సర్వేను చేపట్టామన్నారు.

న్యాయ సంబంధిత అంశాలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నస్పూర్

న్యాయ సంబంధిత అంశాలను త్వరగా పరిష్కరించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం సూర్యనారాయణ అన్నారు. గురువారం సింగరేణి సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ హర్ష రెడ్డి జీఎంను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడంలో తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ ఏవీ రెడ్డి, డీజీఎం పర్సనల్ పి.అరవింద రావు పాల్గొన్నారు.



కృత్రిమ గర్భధారణతో మేలు జాతి సంతతి

నవతెలంగాణ-జన్నారం

పశువులకు కృత్రిమ గర్భధారణ చేయడంతో మేలు జాతి సంతతి ఉత్పత్తి అవుతుందని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ శంకర్, పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక అధికారి రామారావు రాథోడ్, మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మాపురంలో గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో 26 గేదెజాతి పశువులకు, 39ఆవులకు ఉచిత గర్భకోశవ్యాధి నివారణ, పశువైద్య చికిత్సలు, కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన 19 దూడలకు నట్టల నివారణ మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త టెక్నాలజీలో భాగంగా పశువులలో లింగ నిర్ధారిత వీర్యం చేయటం వల్ల 90శాతం ఆడ దూడలు పుట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ జాడి గంగాధర్, నాయకులు చిందం చంద్రయ్య, జాడి వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి ఎం.లావణ్య, సిబ్బంది ఎల్ఈఐఎస్ యాకుబ్ అలీ, ఓఎస్ సంజీవ్, గోపాలమిత్ర రాజన్న, సూపర్‌వైజర్ రవి, గోపాలమిత్రలు రాజయ్య, రమేష్, పాడిరైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ట్రోఫీలు అందజేసిన అంజనీపుత్ర సభ్యులు



నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కేంద్రంలోని శివాజీ గ్రౌండ్‌లో జరుగుతున్న మంచిర్యాల ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ మ్యాచ్‌లో విజేతలుగా నిలిచినా టీం సభ్యులకు గురువారం అంజనీపుత్ర సభ్యులు బహుమతులు అందించారు. ఫైనల్ మ్యాచ్‌లో విజేతలుగా నిలిచినా టీం సభ్యలకు రూ.లక్ష ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీని అంజనీ పుత్ర చైర్మెన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి అందజేశారు. రన్నర్స్‌గా నిలిచినా టీంకు రూ.50 వేలు ఉదారి చంద్ర మోహన్, వసుధ, కెల్విన్ హాస్పిటల్ నిర్వాహకులు అందించారు. ఈ సందర్భంగ ఐపీఎల్ తరహాలో జిల్లా కేంద్రంలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించిన గురూస్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులను అభినందించారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

నవతెలంగాణ-జన్నారం

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ రాజవర్ధన్ కోరారు. గురువారం మండలంలోని కలమడుగులో ఉన్న రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. గ్రామాలలో నేరాలు, దొంగతనాల నివారణకు, శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సాగర్ గౌడ్, నాయకులున్నారు.